క్లుప్తంగా

సూర్యదేవుని సన్నిధిలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో ఉన్న సూర్యదేవుడు, దేవేరులు

పెదపూడి: జి.మామిడాడలో ప్రసిద్ధి చెందిన ఉషా, ఛాయ, పద్మిని, సౌంజ్ఞ సమేత సూర్యదేవునికి ఆలయ ప్రధాన అర్చకుడు రేజేటి వెంకట నరసింహాచార్యులు ఆధ్వర్యంలో పంచామృతాభిషేకాలు, వ్రత పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి తీర్థ మహోత్సవం



దేవతామూర్తుల వేషధారణలో భక్తులు

రంగంపేట: రంగంపేటలో కొలువై ఉన్న అలివేలు మంగా పద్మావతిదేవి సమేత వేంకటేశ్వరస్వామి వార్షిక తీర్థ మహోత్సవం శనివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి తెల్లవారుజాము నుంచి పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం పలువురు గ్రామస్తులు దేవతల వేషధారణలు ధరించి ట్రాక్టర్లపై గ్రామంలో ఊరేగారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు, బాణసంచాతో తీర్థ మహోత్సవం ఘనంగా జరిపారు.

మహా అన్నసమారాధన



అన్నసమారాధనను ప్రారంభిస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ సుబ్బారెడ్డి

బిక్కవోలు: బిక్కవోలు మదుగులమ్మ అమ్మవారి ఆలయం వద్ద మహా అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏఎంసీ మాజీ చైర్మన్ జంగా వీర వెంకట సుబ్బారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ నెల 5వ తేదీన మదుగులమ్మ తల్లి తీర్థం పురస్కరించుకుని అన్న సమారాధన జరిపారు. ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి మదుగులమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బిక్కవోలు శ్రీలక్ష్మీగణపతి ఆలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ తమ్మినేని నాగశ్రీనివాస్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల యువజన అధ్యక్షుడు గువ్వల సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన సప్తాహ మహోత్సవాలు

రంగంపేట: వడిశలేరులో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత భజేనారాయణస్వామి ఆలయంలో 23వ శ్రీరామ అఖండ భజన సప్తాహ మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. 12వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జరిగే ఈ మహోత్సవాల్లో ఆదివారం తెల్లవారుజామున 5.15 గంటలకు కలశస్థాపన, ఉదయం 9 గంటలకు అఖండ హోమ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ చైర్మన్ మావిరెడ్డి వీర్రాజు దంపతులు హోమంలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామిఅమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ముమ్మన రాంబాబురెడ్డి, గుమస్తా హనుమంతు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుతో భూమి సారవంతం

అనపర్తి: రైతులు పొలాల్లో నవధాన్యాలను సాగు చేయడం ద్వారా భూమి సారవంతమై పంట దిగుబడి పెరుగుతుందని ప్రకృతి వ్యవసాయ అధికారి ప్రసాద్ అన్నారు. ఆదివారం మండలంలోని కొప్పవరంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలు, ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాలను ప్రకృతి వ్యవసాయ ఎన్జీవోల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఎన్జీవోలు ప్రసాద్, రామ్మోహనరావు, మండల మాస్టర్ ట్రైనర్ స్వర్ణలతలు మాట్లాడుతూ నవధాన్యాల సాగుతో భూమిలో జీవ వైవిధ్యం ఏర్పడి పంటలకు అవసరమైన పోషకాలు లభిస్తాయని చెప్పారు.

20న చలో ఢిల్లీ

మధురపూడి: అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆ సంఘం జిల్లా కార్యదర్శి పల్లా వెంకట నాయుడు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. రైతు, కూలీల సమస్యల సాధన కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.



పెదపూడిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు



సుభద్రంపేటలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకల్లో మాట్లాడుతున్న జెడ్పీటీసీ రాంబాబు



పందలపాకలో పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో జిల్లా మహిళా సంక్షేమ సంఘం చైర్‌పర్సన్ రొంగల పద్మావతి

175 నియోజకవర్గాల్లో విజయమే లక్ష్యం

- ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా
- ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

రాజానగరం: సీఎం జగన్ ఇచ్చిన నినాదాన్ని నిజం చేద్దాం, రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో 175 నియోజకవర్గాలలో వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేద్దామని స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా రాజానగరం వైఎస్సార్ జంక్షన్‌లో ఆదివారం పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. సీఎం జగన్ నినాదమైన 'వై నాట్ 175' (175 నియోజకవర్గాలలో గెలుపొందాలి)ను నిజం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేద్దామన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, పేదల జీవితాలలో వెలుగులు పంచుతోందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వాసంశెట్టి పెద వెంకన్న, పార్టీ మండల కన్వీనర్ దూలం పెద్ద, మాజీ కన్వీనర్ మందారపు వీర్రాజు, నాయకులు గంగిశెట్టి సోమేశ్వర్రావు, అడబాల చినబాబు, కోలపాటి వెంకన్న, వేమగిరి కృష్ణ, కొల్లి వీర్రాజు, సంగీత ప్రసాద్, కామేశ్వర్రావు, నాళం రోశయ్య, ఆకుల శ్రీను, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

కోరుకొండ మండలంలో..

మధురపూడి: కోరుకొండ మండలంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాపవరంలోని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ తండ్రి బాటలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నడుస్తూ, పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. గాడాల, బూరుగుపూడి, గాదరాడ గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. తాడి హరిశ్చంద్రప్రసాద్ రెడ్డి, బొరుసు బద్రి, హరిబోలు చినబాబు, చాటపర్తి దుర్గారావు పాల్గొన్నారు.



రాజానగరం వైఎస్సార్ జంక్షన్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

పథకాలతో అన్ని వర్గాల సంక్షేమం

సీతానగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం సాధ్యమవుతోందని వైఎస్సార్ సీపీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు, ఆత్మ చైర్మన్, దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి రమేష్‌బాబు (డాక్టర్‌బాబు) అన్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని సీతానగరం మండలంలో ఘనంగా నిర్వహించారు. సీతానగరం మదర్ థెరిస్సా సెంటర్‌లోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి, మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు, మదర్ థెరిస్సా విగ్రహాలకు డాక్టర్ బాబు, పార్టీ మండల అధ్యక్షుడు ఘంటా శ్రీనివాస్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ–2 సత్యం మదన్‌బాబు, సర్పంచ్‌లు కోండ్రపు ముత్యాలు, కొంచ అన్నపూర్ణ, ఎంపీటీసీ వెన్నెల అప్పలనాయుడు, ఉప సర్పంచ్ ద్వారంపూడి రామకృష్ణ, పార్టీ నాయకులు పీఏసీఎస్ చైర్‌పర్సన్ మట్ట వసంతరావు, పర్సన్ చిరికి వెంకటరమణ, చిరువూరి మధుసూదనరావు, కొంచ భాస్కరరావు, మద్దాల కొండలరావు, చింతలపూడి వీరబాబు, కోలా శ్రీను, మట్ట మునేశ్వరరావు, ఈత వీరబాబు పాల్గొన్నారు.

- కాటవరంలో పార్టీ కో కన్వీనర్ కరుటూరి శ్రీహరి బాబు ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఎగురవేసి, కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తాడిపల్లి వెంకట్రావు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ చిట్టూరి వెంకట రామారావు, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ బూరుగుపల్లి బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.



కాపవరంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



సీతానగరంలో వేడుకల్లో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు



కటవరంలో కేక్ కట్ చేస్తున్న కో కన్వీనర్ శ్రీహరిబాబు తదితరులు

ప్రజలకు జవాబుదారీగా పని చేస్తున్న ప్రభుత్వమిది

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం

అనపర్తి: వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి నేటి వరకు ప్రజల పక్షాన నిలిచి ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తున్న ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీ అని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన అనపర్తిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కెనాల్ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహోన్నత ఆశయాలతో, సిద్ధాంతాలతో 2011లో తూర్పుగోదావరి జిల్లాలో ఆవిర్భవించిన వైఎస్సార్ సీపీ ప్రజల ఆదరాభిమానాలతో ముందుకు సాగుతోందన్నారు. విలువలు, విశ్వసనీయతకు పట్టం కడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, సర్పంచ్ వారా కుమారి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, పార్టీ గ్రామ కమిటీ కన్వీనర్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, చేనేత విభాగం రీజినల్ కోఆర్డినేటర్ పెనుగొండ శ్రీను, ఎంపీటీసీలు బండారు శ్రీనివాసరావు, కొండేటి భీమేష్, వ్యవసాయ సలహామండలి చైర్మన్ పడాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రామవరం ఆర్బీకే సెంటర్ వద్ద జరిగిన కార్యక్రమంలో అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచారు.



అనపర్తిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి

రంగంపేట: ప్రజల కోసం పుట్టి, చారిత్రక ఘట్టానికి వేదికైన పార్టీ వైఎస్సార్ సీపీ అని జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు అన్నారు. ఆదివారం వైఎస్సార్ సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుభద్రంపేటలో నిర్వహించిన వేడుకల్లో రాంబాబు పాల్గొని మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు.

పెదపూడి: మండలంలో పెదపూడి, జి.మామిడాడ, కైకవోలు తదితర గ్రామాల్లో ఎంపీపీ తులసి, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి తదితరులు వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలువేసి, కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పెదపూడిలోని స్థానిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సమ్మంగి దుర్గాప్రసాద్, పెదపూడి సొసైటీ చైర్మన్ మార్ని కామరాజు చౌదరి, పార్టీ బీసీ సెల్ మండల కన్వీనర్ పప్పు సింహాచలం, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కాకర సాయిబాబు తదితరులు నిర్వహించారు.



గోకవరంలో కేక్ కట్ చేసి తినిపించుకుంటున్న వైఎస్సార్ సీపీ నాయకులు

బిక్కవోలు: పందలపాకలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా సంక్షేమ సంఘం చైర్‌పర్సన్ రొంగల పద్మావతి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్‌రెడ్డి, పందలపాక సొసైటీ అధ్యక్షుడు సత్తి హరిప్రసాద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొద్దు ముత్యాలరావు, మాజీ సర్పంచ్ మీసాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. బిక్కవోలులో ఏఎంసీ మాజీ చైర్మన్ జంగా వీర వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.

గోకవరంలో

గోకవరం: స్థానిక ఎస్‌వీఆర్ ఫంక్షన్ హాలులో ఆదివారం వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీని స్థాపించిన అనతికాలంలోనే పార్టీని అధికారంలోకి తీసుకురావడమే కాకుండా జనరంజకమైన పాలన అందిస్తున్నారని కొనియాడారు. పార్టీ నాయకులు సుంకర వీరబాబు, దాసరి రమేష్, వరసాల ప్రసాద్, కర్రి సూరారెడ్డి, నరాలశెట్టి నర్సయ్య, చింతల అనిల్‌కుమార్, తోలేటి రాంప్రసాద్, తాటికొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

మధురపూడి: ఏసుక్రీస్తు బోధనలను అనుసరిస్తూ శ్రమకాలం దీక్షలు నిర్వహించాలని ఆర్‌సీఎం రెవరెండ్ ఫాదర్ జోసఫ్ తంబీ అన్నారు. శ్రమకాలం ప్రారంభమై 18 రోజులు పూర్తయిన సందర్భంగా కోరుకొండ ఎస్‌ఆర్ నగర్ చర్చిలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రజలందరూ పయనించాలన్నారు. మండలంలోని లూథరన్ తదితర మిషనరీలకు చెందిన చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు.



మాట్లాడుతున్న ఫాదర్ జోసఫ్ తంబీ

నాపై అవినీతి ఆరోపణలు అవాస్తవం

మధురపూడి: కోరుకొండ మండలం శ్రీరంగపట్నం సొసైటీ సీఈఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తనను ఎవరూ సస్పెండ్ చేయలేదని, తనపై వస్తున్న అవినీతి ఆరోపణలు అవాస్తమని మాజీ సీఈఓ మల్లిరెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. కొన్ని కారణాల వల్ల సెలవులో ఉన్న తనపై సొసైటీ చైర్ పర్సన్ బుద్ధా శ్రీనివాసరావు అసత్య ఆరోపణలు చేయడంతో పాటు, కొత్త సీఈఓను ఏర్పాటు చేయడాన్ని తప్పు పట్టారు. అలాగే రూ.50 లక్షలు అవినీతికి పాల్పడినట్టు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. సొసైటీ అభివృద్ధికి సహకరిస్తున్న తనపై దురుద్దేశంతోనే ఈ ఆరోపణలు చేస్తున్నారన్నారు. చైర్‌పర్సన్ తీరుపై ఇటీవల కోరుకొండ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు. చైర్‌పర్సన్ బుద్ధా శ్రీనివాసరావు, కొత్త సీఈఓ గణపతి కుమ్మక్కై సొసైటీ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన రన్నింగ్ బుక్‌ను కాకుండా, కొత్త పుస్తకాన్ని ఉపయోగించడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు.

ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠ పనులు ప్రారంభం

గోకవరం: స్థానిక రామలింగేశ్వరస్వామి ఆలయ (శివాలయం) మండపం పునర్నిర్మాణ, ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ పనులు ప్రారంభమయ్యాయి. ఆదివారం వేదపండితులు ప్రత్యేక పూజలు, హోమాలు చేసి పనులను ప్రారంభించారు. ప్రస్తుతం ఉన్న మండపం స్థానంలో కొత్త మండపం ఏర్పాటు చేయడంతో పాటు ధ్వజస్తంభాన్ని సైతం తొలగించి దాని స్థానంలో మరో ధ్వజస్తంభాన్ని పునఃప్రతిష్ఠిస్తున్నారు. సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, వల్లీదేవి దంపతులు పీటలపై కూర్చొని స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా ధ్వజస్తంభాన్ని తొలగించారు. ఆలయ మండపం పునర్నిర్మాణంతో పాటు ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠకు సహకరించే దాతలు ఎవరైనా ఉంటే ఆలయంలో సంప్రదించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. గ్రామ పెద్దలు దాసరి తమ్మన్నదొర, గాజింగం సత్తిబాబు, దాసరి రమేష్, సుంకర వీరబాబు, దాసరి సతీష్‌బాబు, వరసాల ప్రసాద్, తుమ్మల చిన్నబ్బు పాల్గొన్నారు.



గోకవరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పండితులు

కుటిల రాజకీయాలను తిప్పికొట్టాలి

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక

అనపర్తి: రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రతిపక్ష పార్టీ నాయకులు చేస్తున్న కుటిల రాజకీయాలను, ఎల్లో మీడియా చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. పెదపూడి మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన కర్రి వెంకటరమణ, నానాపర్తి సతీష్, పైన ఉప్పయ్య, దేవరకొండ సత్యనారాయణ, గంతకూరి వీరవెంకటరమణ, అడబాల రామకృష్ణ తదితరులకి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీ బలం అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వ్యవహార శైలి నచ్చని అనేకమంది టీడీపీ నేతలు ఇటీవలి కాలంలో అసమ్మతి రాగాలు ఆలపిస్తూ బాహాటంగానే ఆయన నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. దోచుకోవడం, దాచుకోవడమే తెలిసిన మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి ఎన్నికలు వస్తున్నాయంటే పండగేనని ఎద్దేవా చేశారు. జగన్ నాయకత్వంతోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్ ఉందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, రాజుపాలెం, పైన మాజీ సర్పంచ్‌లు ఎస్.వీరభద్రరావు, కట్టా రమణ, కట్టారమణ, గంగ్రేడు సర్పంచ్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

పిరమిడ్ ధ్యానమందిరం వార్షికోత్సవం

బిక్కవోలు: కొంకుదురులోని శివరామకృష్ణ పిరమిడ్ ధ్యాన మందిరం 5వ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన భీమవరం పిరమిడ్ మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ధ్యానంతో మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు. ప్రతి మనిషి శాఖాహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు.

పోలేరమ్మకు ప్రత్యేక పూజలు

మధురపూడి: కోరుకొండ మండలం గాదరాడ గ్రామ దేవత పోలేరమ్మ జాతర మహోత్సవాలు ఆదివారం కొనసాగాయి. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 9న ప్రారంభమైన ఉత్సవాలు 14వ తేదీ వరకూ నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా ఆదివారం విశేష పూజలు జరిగాయి.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

బిక్కవోలు: కొమరిపాలెంలో నూతనంగా నిర్మించిన కల్యాణ మండపంలో శనివారం రాత్రి వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు, ఎంపీపీ కొవ్వూరి జ్యోతిర్మయి, సత్యనారాయణరెడ్డి దంపతులు కల్యాణ కర్తలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ సత్తి గౌతమ్‌రెడ్డి దంపతులతో పాటు జిల్లా మహిళా సంక్షేమ సంఘం చైర్‌పర్సన్ రొంగల పద్మావతి, రాష్ట్ర పౌల్ట్రీ అసోసియేషన్ అధ్యక్షుడు కర్రి ముకుందరెడ్డి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొమరిపాలెంలో కల్యాణం జరిపిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

ఘనంగా రాజుల పండగ

మధురపూడి: కోరుకొండ మండలం బూరుగుపూడిలో ఆదివారం రాజుల పండుగను రైతులు ఘనంగా నిర్వహించారు. తమ పంటను ఇంటికి చేర్చుకుంటున్న సందర్భంగా దీన్ని జరిపారు. తొలుత జమ్మిచెట్టు కింద కొబ్బరి కాయలు కొట్టి పూజలు నిర్వహించారు. గ్రామ దేవతలు, పూర్వీకులను గుర్తు చేసుకుంటూ పూజలు చేశారు. బూరుగుపూడి పీఏసీఎస్ డైరెక్టర్ అడపా రామకృష్ణ ఆధ్వర్యంలో అన్నసమారాధన జరిగింది.